
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


5

కృష్ణా జిల్లా వార్తలు

సోమవారం 21 ఏప్రిల్ 2025



● విజనరీ లీడర్ 6లో



విజయవాడలో చంద్రబాబు భారీ కటౌట్ వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీ కేశినేని చిన్ని, నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తదితరులు

ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన కేకులు కట్ చేసి విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషిని కొనియాడారు. విజనరీ లీడర్‌గా కీర్తించారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.



మచిలీపట్నంలో కేక్ కట్ చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులు



మరియ తనయ.. మధురహృదయ

ఏసుక్రీస్తు శిలువ అనంతరం పునరుత్థానుడైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈస్టర్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తుకు స్వాగతం పలికారు. మరియ తనయ.. మధుర హృదయ.. కరుణామయ అంటూ స్తుతించారు. ప్రత్యేక ప్రార్థనలకు అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు.

అవనిగడ్డలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న విశ్వాసులు

తవ్వుకో.. దోచుకో!

జిల్లాలో జోరుగా మట్టి దందా!

ప్రభుత్వ భూములు, చెరువుల్లో అక్రమ తవ్వకాలు

- అర్ధరాత్రుళ్లు గుట్టుచప్పుడు కాకుండా రవాణా
- మట్టి, బుసుకపై రూ.కోట్లు కొల్లగొడుతున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

జిల్లాలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వ భూములు, చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు జరుపుతోంది. అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా సమీప ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్రైవేటు వ్యక్తుల భూముల్లోకి తరలిస్తోంది. పెడన,కృత్తివెన్ను, బంటుమిల్లి, గూడూరు, కోడూరు, మచిలీపట్నం, నందివాడ మండలాల్లో యథేచ్ఛగా మట్టి, బుసక దందా నిర్వహిస్తూ అక్రమార్కులు రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. దొరికినంత తవ్వుకో.. అందినంత దోచుకో అన్నట్టు వీరి వ్యవహారం నడుస్తోంది. దీన్ని అడ్డుకుని ప్రకృతి సంపదను పరిరక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: పెడన నియోజకవర్గం కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల్లో జోరుగా మట్టితవ్వకాలు సాగుతున్నాయి. రెవెన్యూ కార్యాలయాల వద్ద మట్టి తవ్వకాలకు సంబంధించిన పంచాయితీలు చేస్తున్నారు. ఎంత మేర భూమిని మెరక చేయాలో తెలుసుకుని దానికి అనుగుణంగా బేరాలు పెడుతున్నారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న పొలాలను మెరక చేసేందుకు అనుమతుల కోసం రైతులు అధికారుల వద్దకు వెళితే, అక్కడే బేరాలు పెట్టి మాకు ఇంత మొత్తంలో ఇస్తే మండల స్థాయి అధికారులతోపాటు, పైఅధికారుల నుంచి ఇబ్బందులు లేకుండా చూస్తామని బాహాటంగానే చెబుతూ నగదు వసూలు చేస్తున్నారు. కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం, పల్లె పాలెం, నిడమర్రు, అడ్డపర్ర,

మిగతా 6లో..



.నందివాడ మండలం బుడమేరు నుంచి మట్టిని తరలిస్తున్న టిప్పర్



మచిలీపట్నం మండలం తాళ్లపాలెంలో రాత్రి వేళ ట్రాక్టర్‌లో మట్టి తరలింపు

ఒక్కో ట్రాక్టర్ మట్టి రూ.1200

పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలంలోని కొండవరంలో మెట్ట ప్రాంతంలోని భూములను చెరువుగా మార్చేందుకు మట్టి తవ్వకాలు చేపట్టారు. మూడు ఎకరాల భూమిని తవ్వేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. రెవెన్యూ అధికారులు ఇక్కడ తవ్వకాలు జరిపేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. అయినా ఇక్కడి నుంచి మట్టిని తవ్వి విక్రయించేస్తున్నారు. పామర్రు మండలంలోని నిభానుపూడి, జమీగొల్వపల్లి, పెదమద్దాలి గ్రామాల నుంచి మట్టిని తవ్వేసి ఒక్కో ట్రాక్టర్ రూ.1200 నుంచి రూ.1500లకు విక్రయాలు జరుపుతున్నారు.

శరవేగంగా ప్రధాని మోదీ సభ ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కోసం వెలగపూడి సచివాలయం వెనుక బహిరంగ సభా ప్రాంగణం ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధాన వేదికల పరిశీలనకు కేంద్ర భద్రతాబలగాలు రానున్నాయి. ప్రధాన మంత్రి కూర్చునే వేదిక స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటాయని తెలుస్తోంది. ఆ ప్రాంతంలో మెటల్ డిటెక్టర్లతో జల్లెడ పట్టనున్నాయి. భద్రతా బలగాల క్లియరెన్స్ తర్వాత ఆ ప్రాంతంలో వేదిక పనులు కొనసాగుతాయని సమాచారం. ప్రస్తుతం గ్యాలరీలకు సంబంధించిన పనులు అయితే చురుగ్గా జరుగుతున్నాయి.

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో ఎకో ఫ్రెండ్లీ వివాహం

- విత్తనాలతో వినూత్న శుభలేఖ 6లో
- ప్లాస్టిక్ లేకుండా అన్నింటా పర్యావరణహిత వస్తువులు

గొల్లపూడి పంచాయతీకి జాతీయ అవార్డు

ఆత్మ నిర్భర్ పంచాయతీ ప్రత్యేక అవార్డుల కేటగిరీలో ఎంపిక

- సొంత వనరులతో గ్రామాన్ని అభివృద్ధి చేసినందుకు పురస్కారం

24న జాతీయ పంచాయతీరాజ్ దివస్ రోజున బిహార్‌లో ప్రదానం



గొల్లపూడి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ పంచాయతీకి ప్రతిష్టాత్మకమైన జాతీయ పంచాయతీ అవార్డు -2025 లభించింది. ఆత్మ నిర్భర్ పంచాయతీ ప్రత్యేక అవార్డుల కేటగిరిలో 2025 సంవత్సరానికి సంబంధించి కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ ఆదివారం ప్రటించిన అవార్డుల జాబితాలో గొల్లపూడి పంచాయతీకి మూడో స్థానం

మిగతా 6లో..

స్టాప్.. వాష్.. రిలీఫ్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

- ఎన్టీఆర్ జిల్లాలో అమలు చేస్తున్న పోలీసులు
- ఎస్‌డబ్ల్యూఆర్‌తో రోడ్డు ప్రమాదాలకు చెక్

● వేదాద్రి నుంచి విజయవాడ గుణదల మేరీమాత ఆలయానికి శ్రమదీక్షను విరమించడానికి పాదయాత్రగా వస్తున్న ఇద్దరు మిత్రులను జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. నందిగామ రూరల్ మండలం అనాసాగరం వద్ద జరిగిన ఈ ఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మూడు రోజుల క్రితం జరిగిన ఘటన ఇది.

● హైదరాబాద్ నుంచి లారీపై విజయవాడకు వస్తున్న డ్రైవర్‌కు రెప్పలు వాలాయి. అయినా లారీని ఆపలేదు. లారీ ముందు ఆటో వెళ్తోంది. ఆటోకు ముందు కారు వెళ్తోంది. ఒక్కసారిగా కారులో సాంకేతిక లోపం రావడంతో జాతీయ రహదారిపై అడ్డంగా ఆగిపోయింది. ముందు వెళ్తున్న ఆటోను, దాని ముందున్న కారును ఢీ కొడతానన్న భయంతో డ్రైవర్ లారీని ఒక్కసారిగా పక్కకు తప్పించాడు. ఈ ప్రయత్నంలో లారీ పల్టీ కొట్టింది. డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడు. జగ్గయ్యపేట వద్ద మూడు రోజుల క్రితం జరిగిన ఘటన ఇది.

● జిల్లాలో జాతీయ రహదారిపై వరుసగా ప్రమాదాలు జరుగుతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. స్టాప్, వాష్, రిలీఫ్ (ఎస్‌డబ్ల్యూఆర్)తో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ముమ్మరంగా అమలు చేస్తున్నారు.



వ్యాన్ డ్రైవర్ ముఖం కడుక్కునేందుకు నీరు ఇస్తున్న కానిస్టేబుల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట నుంచి గూడవల్లి వరకు జాతీయ రహదారులు ఉన్నాయి. హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా జాతీయ రహదారులు విజయవాడ మధ్యలో ఉన్నాయి. ఈ రహదారులు, నగర రహదారులు

మిగతా 6లో..

జీవనది.. దీనస్థితి

బీడువారిన కృష్ణానది

- ఇసుక తవ్వకాలతో గతి తప్పిన పాయ
- కాసరబాద-జూపూడి వరకు అడుగంటిన నీరు
- చందర్లపాడు, ఇబ్రహీంపట్నం మండలాల్లో పొంచి ఉన్న తాగునీటి ముప్పు

జీవనదిగా పేరొందిన కృష్ణానది ఎండిపోతోంది. సాగర్ జలాలు కూడా రాకపోవటంతో చాలా చోట్ల బీడుగా మారింది. ప్రకాశం బ్యారేజీకి దిగువన విజయవాడ నుంచి ఇబ్రహీంపట్నం వరకు కృష్ణానదిలో పుష్కలంగా నీరు కనిపిస్తున్నా.. అంతకు ఎగువన చందర్లపాడు మండలంలో కృష్ణానది పరిస్థితి ఘోరంగా ఉంది. బీడు వారిన నేలలతో పాటు మొక్కలు పెరుగుతూ అడవిలా మారింది. అక్కడక్కడ చిన్నపాటి నీటి మడుగులే కనిపిస్తున్నాయి. సాగునీటికే కాకుండా తాగునీటికీ కటకటలాడే దుస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో 40 డిగ్రీలపైనే ఎండలు వీస్తాయని అంటున్నారు. ఇలాంటపుడు కృష్ణానదిలో ఉన్న నిల్వలు కూడా అడుగంటిపోతే రానున్న రోజుల్లో పెద్ద సమస్య ఎదుర్కొనే అవకాశం ఉంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/కంచికచర్ల): కృష్ణానది.. పులిచింతల దిగువన జగ్గయ్యపేట మండలం ముక్త్యాల వద్ద ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ ప్రాంతంలో కృష్ణానది

మిగతా 6లో..



నీరు లేక వెలవెలబోతున్న కృష్ణానది



స్వామివారి సన్నిధిలో మల్లిఖార్జునరావు దంపతులు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

మోపిదేవి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లిఖార్జునరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని విశేషపూజలు చేశారు. అర్చక బృందం శేషవస్త్రాలతో సత్కరించారు. ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు న్యాయమూర్తి కుటుంబసభ్యులకు అందజేశారు.



మీడియాతో మాట్లాడుతున్న కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్లు

కుట్రపూరితంగానే చలసానిపై నిందలు!

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులుపై సోషల్ మీడియా ద్వారా గుర్తుతెలియని మహిళ చేసిన అసత్య ఆరోపణలను కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక మిల్క్ చిల్లింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్లు ఉయ్యూరు అంజిరెడ్డి, బొడ్డు రామచంద్రరావు, నెక్కలపు వాణిశ్రీ, శనగల వెంకట శివజ్యోతి, పలగాని కొండలరావు తదితరులు మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలు చేసిన మహిళ వీడియో ఆధారంగా ప్రముఖ దినపత్రిక సత్యదూరమైన వార్తలను ప్రచురించడం అన్యాయమన్నారు. యూనియన్‌పైనా, చైర్మన్ చలసాని ఆంజనేయులుపైనా బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. తప్పుడు ఆరోపణలతో సోషల్ మీడియాలో నిరాధారమైన నిందలు వేసిన మహిళను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తప్పుడు ఆరోపణలతో అసత్యాలను నిజం చేయడానికి మరో మారు సోషల్ మీడియా ద్వారా ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నిబద్ధతో డెయిరీని అభివృద్ధి చేస్తున్న చలసాని పట్ల పాలక వర్గానికి, పాడి రైతులకు, సంఘ సభ్యులకు గౌరవం ఉందన్నారు. యూనియన్, చలసాని ఆంజనేయులుపై నిందారోపణలు చేయడం ఇకనైనా మానుకోవాలని డైరెక్టర్లు విజ్ఞప్తి చేశారు.

గోల్డ్ మెడల్స్ సాధించిన విజేతలు



బొడ్డు సునీత

గంపలగూడెం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మైసూరు గణపతి సచ్చిదానంద దత్తపీఠం ఆశ్రమం ఆన్‌లైన్‌లో నిర్వహించిన భగవద్గీత 700 కంఠస్థ శ్లోకాల పోటీ పరీక్షల్లో గంపలగూడెంకు చెందిన బొడ్డు సునీత, ఆమె కుమార్తె మాటూరి లీలా మానస, గుడివాడ భారతిలు ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్స్ సాధించినట్టు దత్తపీఠం నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలకు మే 17న మైసూరులో బహుమతులు అందజేయనున్నట్టు చెప్పారు.



జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఈర్ల బిందుశ్రీని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు

గొల్లపూడి/ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : గొల్లపూడిలోని ఎస్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్‌లో ఆలిండియా ర్యాంకులు సాధించినట్టు కళాశాల ఏపీ జనరల్ మేనేజర్ రాంజేంద్రప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈర్ల బిందుశ్రీ (హాల్ టికెట్ 250311058454) 142 ర్యాంక్, సీహెచ్ షణ్ముఖ సాయి (హాల్‌టికెట్ 250310843001) 274 ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకులు సాధించారని, మరో 11 మంది 1000 లోపు ర్యాంకులు, 53మంది జేఈఈ అడ్వాన్స్ (ఐఐటీ) పరీక్షలకు అర్హత సాధించినట్టు విజయవాడ జోనల్ ఇన్‌చార్జి కృష్ణారావు తెలిపారు.

● ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి ఎస్ఆర్ కళాశాల విద్యార్థి గారపాటి తేజ సత్యసాయికుమార్, పోలవరపు రఘు, మరో 13 మంది ఐఐటీ అడ్వాన్స్‌కి ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల జీఎం రాంజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల జీఎం, డీజీఎం రమణ, అకడమిక్ కోర్ డీన్ అరవింద్, అధ్యాపకులు, ర్యాంకర్లకు అభినందనలు తెలిపారు.



షోరూమ్ ప్రారంభోత్సవంలో డిటైలర్ ఎండీ చెరుకూరి పృథ్వీకుమార్, ఫ్రాంచైజ్ ఓనర్ ఆళ్ల సాయికృష్ణ తదితరులు

ఎనికేపాడులో డిటైలర్ షోరూమ్ ప్రారంభం

గుణదల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ఏపీలో తొలి డిటైలర్ షోరూమ్‌ను ఎనికేపాడులో ప్రారంభించినట్టు మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి పృథ్వీకుమార్ తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడులో జాతీయ రహదారి వెంబడి షోరూమ్ ప్రారంభ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. తెలంగాణా, హైదరాబాద్‌లో రెండు బ్రాంచ్‌లు దిగ్విజయంగా నిర్వహించబడుతున్నాయని, ఏపీలో మొదటి ఫ్రాంచైజ్‌ని ఘనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఫ్రాంచైజ్ ఓనర్ ఆళ్ల సాయికృష్ణ మాట్లాడుతూ.. తమవద్ద ఐదేళ్ల వారంటీతో సిరామిక్ కోటింగ్ కేవలం రూ.14,999నుంచి, గ్రాఫిన్‌కోటింగ్ రూ.18,999 నుంచి ఇంకా ప్రీమియం కార్ వాష్, పెయింట్ ప్రొడక్షన్ ఫిల్మ్ సిరామిక్ గ్రాఫిన్ కోటింగ్, డెంటింగ్ పెయింటింగ్, ఆల్లోయ్ వీల్స్ క్లీనింగ్, టెప్లాన్ కోటింగ్, ఇంటీరియర్ క్లీనింగ్, ఏసీ వెంట్స్ క్లీనింగ్, హెడ్ లైట్స్ క్లీనింగ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎనికేపాడు మాజీ సర్పంచ్ కోనేరు శివరామకృష్ణ(పెదబాబు) తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందిన గోనె సంచులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తిరువూరు : వావిలాల శివారు రాజుగూడెం సొసైటీలో రైతులకు సంచులు అందని నేపథ్యంలో శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'గోనెసంచులు ఇవ్వండి' కథనానికిమంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతుల ఇబ్బందులను ఆయన కార్యాలయ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. రాజుగూడెం సొసైటీ పరిధిలోని రైతులకు తక్షణం గోనెసంచులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాలు జారీచేశారు. శనివారం ఉదయం సొసైటీకి 9,600 సంచులు దిగుమతి అవడంతో రైతులకు అందజేశామని, సాయంత్రానికి మరిన్ని సంచులు వస్తాయని సీఈవో తెలిపారు. సంచులు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబు రాష్ట్రానికే వరం

▸▸ వాడవాడలా ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు.. హాజరైన ప్రముఖులు, పార్టీ శ్రేణులు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీ శివనాథ్

ఎన్టీఆర్ భవన్‌లో..

వన్‌టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికే ఒక వరమని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ అన్నారు. చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, చంద్రబాబు పార్టీ శ్రేణులందరికీ తండ్రి లాంటి వ్యక్తి అన్నారు. దేశంలో ఐటీ విప్లవం తీసుకువచ్చింది చంద్రబాబే అన్నారు. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేసి దేశానికి మార్గనిర్దేశం చేసిన మేధావి అని కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫోటో గ్యాలరీని పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఏపీ బిల్డింగ్ అదర్‌కనస్ట్రక్షన్ కార్పొరేషన్ చైర్మన్ జి.రఘురామరాజు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ నాయకులు భవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నెట్టెం

టీడీపీ జిల్లా కార్యాలయంలో..

ఆటోనగర్‌లోని జిల్లా కార్యాలయంలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ కేక్ కట్‌చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమకాలీన భారత రాజకీయాల్లో మేరునగధీరుడు 75 సంవత్సరాల జీవిత ప్రస్థానం, 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం ఆయన సొంతమని కొనియాడారు. ఉడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమనాథ్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. పార్టీ రాష్ట్ర నాయకులు లుక్కా సాయిరాంప్రసాద్ గౌడ్, గన్నే ప్రసాద్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, వై.వేదవ్యాస్, వి.రవికుమార్, జి.నాగేశ్వరరావు, ముక్కంటి నారాయణమ్మ, వి.సాంబశివరావు, జె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గగుడిలో హోమం నిర్వహిస్తున్న అధికారులు

దుర్గగుడిలో ప్రత్యేక పూజలు

ఇంద్రకీలాద్రి : సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దేవదాయ కమిషనర్, ఈవో కె.రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. చంద్రబాబు, కుటుంబసభ్యుల పేరిట ప్రత్యేక సంకల్పం చెప్పి హోమాలను నిర్వహించారు. చంద్రబాబు, కుటుంబసభ్యులకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖ శాంతులు కలగాలని పూజలు చేశారు. అధికారంలో రాజయోగం, పాలనలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగాలని కోరుతూ వేదమంత్రలను పఠించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఆశీర్వదించారు. స్థానాచార్యుడు శివప్రసాద శర్మ, రుత్వికులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు. అన్ని ఆలయాల్లో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.

విజన్ ఉన్న సీఎం చంద్రబాబు

▸▸ దుబాయ్ వేడుకల్లో మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్: రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు చంద్రబాబు అని, చంద్రబాబు రాజకీయ నీతిజ్ఞతను దేశవిదేశాల్లో కీర్తిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం దుబాయ్‌లో జరిగిన చంద్రబాబు పుట్టిన రోజువేడుకల్లో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు. గతంలో విజన్-2020 సాకారం చేసిన చంద్రబాబు విజన్-2047 దార్శనికతకు నిదర్శనమన్నారు. చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేసినప్పుడు ప్రపంచంలోని వివిధ దేశాల్లో స్థిరపడిన ఐటీ ఉద్యోగులు వెన్నంటే ఉన్నారన్నారు. చంద్రబాబు వల్లే పోలవరం పూర్తి చేయడం జరుగుతుందన్నారు.



దుబాయ్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకల్లో రవీంద్ర

పేదలను దత్తత తీసుకోండి..

ఆంధ్రప్రదేశ్‌లోని పేదలను దుబాయ్‌లో నివసిస్తున్న తెలుగువారు పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవాలని మంత్రి రవీంద్ర కోరారు. మాగల్స్ దశమ వార్షికోత్సవాల సందర్భంగా దుబాయ్‌లోని అమిటి యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు పిలుపు మేరకు వివిధ దేశాల్లోని ఎన్ఆర్ఐలు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నంకు చెందిన చిత్తర్వు సూర్య తదితరులు పాల్గొన్నారు.



డీజేఆర్ ఆధ్వర్యంలో బడ్డీలు, ట్రై సైకిళ్లు అందజేస్తున్న మంత్రి సుభాశ్, బోడె ప్రసాద్, కొనకళ్ల నారాయణ

డీజేఆర్ 75 సేవా కార్యక్రమాలు..

▸▸ హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాశ్

ఉయ్యూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం పురస్కరించుకుని డీజేఆర్ మెమోరియల్స్ ద్వారా జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆదివారం కాటూరు రోడ్డులో ఏర్పాటుచేసిన 75 సేవాకార్యక్రమాలకు కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి వాసంశెట్టి సుభాశ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణలతో కలిసి పేదలకు తోపుడు, బండ్లు, బడ్డీలు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జగన్ అసమర్ధపాలనతో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషిచేస్తున్నారని కొనియాడారు. నిరంతర ప్రజాశ్రేయస్సు కోరుకునే చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలని బోడె ప్రసాద్ ఆకాంక్షించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఘనత బాబుకే దక్కుతుందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్లనారాయణ రావు అన్నారు. పార్టీ కోసం సామాజిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్న దండమూడి చౌదరికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, ఆయనకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు, జయదేవ్, కాటూరు ఎంపీటీసీ సజ్జా అనూష, హరీశ్, జబర్ల పూడి సర్పంచ్ వరప్రసాద్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో 75 కిలోల కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

75 కిలోల కేక్ కట్‌చేసిన తాతయ్య

పెనుగంచిప్రోలు : సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు పెనుగంచిప్రోలులో టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. 75 కిలోల కేక్‌ను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, కర్ల వెంకట నారాయణ, గజ్జి కృష్ణమూర్తి, కాకాని శ్రీనివాసరావు, జిల్లేపల్లి సుధీర్‌బాబు, గింజుపల్లి గోపి, మాదినేని వెంకట్రావ్‌లు పాల్గొన్నారు. తూర్పు బజారు దళితవాడలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు, మంద కృష్ణమాదిగల చిత్ర పటానికి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. ముండ్లపాటి ప్రసాదరావు, ముండ్లపాటి ప్రభాకర్రావు, ముండ్లపాడి రాము, దళితవాడ వాసులు పాల్గొన్నారు.

తవ్వుకో.. దోచుకో!

(5వ పేజీ తరువాయి)

లక్ష్మీపురం, నీలిపూడి, బంటుమిల్లి మండలం పెందుర్రు తదితర గ్రామాల్లో నాలుగు రోజుల క్రితం వరకు జోరుగా మట్టిని తవ్వి విక్రయించారు. మట్టి అక్రమ తవ్వకాల అంశం రోడ్డెక్కడంతో కీలక ప్రజాప్రతినిధి సూచనలతో నాలుగైదు రోజులుగా మట్టి తవ్వకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. మళ్లీ రెండు రోజుల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకువస్తామని అక్రమార్కులు ప్రచారం చేస్తున్నారు.

20 ఎకరాల చెరువును ఎండబెట్టారు!

గూడూరు మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలోని 20 ఎకరాల విస్తీర్ణంలోని గ్రామకంఠం చెరువును నీటితో నింపకుండా ఎండబెట్టారు. ఇందులో నుంచి పెద్దఎత్తున మట్టిని తవ్వేందుకు ఇప్పటికే రెండు వర్గాలు ప్రొక్లెయిన్‌లు సిద్ధం చేశాయి. పార్టీ నాయకుల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే మట్టి తవ్వకాలు ప్రారంభించేందుకు సర్వంసిద్ధం చేశారు. గూడూరు తామర చెరువు, పర్ణశాలలోని జాతీయ రహదారి వెంబడి ఉన్న చెరువులను ఆరబెట్టి మట్టి తవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మల్లవోలు పంచాయతీ గరువు గ్రామంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి బంధువులమని చెప్పి ఇద్దరు రాత్రి సమయంలో జోరుగా బుసకను తవ్వి విక్రయించేస్తున్నారు. భారీస్థాయిలో మట్టితవ్వకాలు చేస్తుండటంతో మండల స్థాయి జనసేన నాయకులు గూడూరు మండలంలో మట్టితవ్వకాలను నిలిపివేయాలని కోరుతూ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు.

కుమ్మరిపాలెంలో బుసక తవ్వకాలు

అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండలం కుమ్మరిపాలెం గ్రామం సమీపంలో కరకట్టకు, కృష్ణానదికి మధ్య ఉన్న ప్రభుత్వ భూముల్లోని బుసకను తవ్వి కోడూరు, మోపిదేవి, మచిలీపట్నం అక్రమంగా తరలించేస్తున్నారు.

రాత్రి వేళే చక్కబెట్టేస్తున్నారు!

మచిలీపట్నం నియోజకవర్గంలోని తాళ్లపాలెం డ్రెయినేజీ పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తవ్వి విక్రయించేస్తున్నారు. రాత్రి సమయంలో మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌లను శిరివేళ్లపాలెం గ్రామస్తులు రెండు రోజుల క్రితం అడ్డుకున్నారు. మండలంలోని కరగ్రహారం, గోపువానిపాలెం, గిలకలదిండి, తపశిపూడి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ భూముల నుంచి బుసకను తరలించేస్తున్నారు. పోర్టు నిర్మాణం కోసం రైతులు మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)కి విక్రయించిన భూములు 600 ఎకరాల్లోని బుసకను తరలిస్తూనే ఉన్నారు. ఇటీవల కాలంలో వేల ట్రాక్టర్ల మట్టిని తరలించారు. అయినా అధికారులు ఆ వైపునకు కన్నెత్తి చూడలేదు. ప్రభుత్వ భూముల్లో రాత్రి సమయంలో ట్రాక్టర్లలో బుసకను లోడ్ చేసినందుకు స్థానిక నాయకులు వాటాగా రూ.500 తీసుకుంటున్నట్లు సమాచారం.

బుడమేరులో జోరుగా తవ్వకాలు

గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలం చేదుర్తిపాడు, పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామాల పరిధిలో ఉన్న బుడమేరు నుంచి మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఉంగుటూరు మండలంలోని ప్రైవేటు పాఠశాల ఆవరణను మెరక చేసేందుకు, ఉయ్యూరు సమీపంలోని రియల్‌ఎస్టేట్ వెంచర్‌కు మట్టిని టిప్పర్లతో రాత్రి సమయంలో తరలించేస్తున్నారు. ఆదివారమైతే పగలు సైతం మట్టిని తరలిస్తున్నారు. అదేమని అధికారులు ప్రశ్నిస్తే తమకు ప్రజాప్రతినిధులు అనుమతులు ఇచ్చారని అక్రమార్కులు చెబుతుండటం గమనార్హం. అధికారులు దాడులు చేస్తే ఒకరోజు పాటు మట్టి తరలింపును నిలిపివేసి, మరుసటి రోజు నుంచే మట్టిని తరలించే పనులను చేయడం గమనార్హం.



కలెక్టర్‌బాలాజీకి ఎకో ఫ్రెండ్లీ శుభలేఖను ఇస్తున్న సూర్య

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో ఎకో ఫ్రెండ్లీ వివాహం

▸▸ విత్తనాలతో వినూత్న శుభలేఖ

▸▸ ప్లాస్టిక్ లేకుండా అన్నింటా పర్యావరణహిత వస్తువులు

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛభారత్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి బోనుల నాగ సూర్యచంద్ర ఎకో ఫ్రెండ్లీ వివాహానికి శ్రీకారం చుట్టారు. తన వివాహంలో ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడటమే కాకుండా, పెళ్లి శుభలేఖలను సైతం వినూత్నంగా తయారు చేశారు. శుభలేఖను చూసి పారేయకుండా అందులో విత్తనాలను ఏర్పాటు చేశారు. ఏదైనా ఒక గిన్నెలో నీరు పోసి అందులో శుభలేఖను ఉంచితే రెండు రోజుల్లో విత్తనాలు మొలకెత్తుతాయి. అలాగే, పెళ్లికొచ్చిన బంధువులకు అందించే టీ కప్పుల తయారీలోనూ ఆయన వినూత్నంగా ఆలోచించారు. టీ తాగిన తర్వాత వాటిని పడేయకుండా, కప్పులను బిస్కెట్ మాదిరిగా తినేసేలా తయారు చేయించారు. పేపర్ గ్లాసులు, అరటి ఆకుల విస్తర్లు, అరటి డొప్పలతో ప్లేట్లు, క్లాత్ బ్యానర్లు ఉపయోగించారు. పెళ్లి పత్రికతో పాటు ఆకుకూరల విత్తనాలు కూడా పంచారు. కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీకి శుభలేఖ ఇచ్చి పెళ్లికి ఆహ్వానించారు. ఆదివారం జరిగిన వివాహ వేడుకలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు ఎకో ఫ్రెండ్లీ వివాహన్ని చూసి సూర్యను అభినందించారు.



శుభలేఖ

స్టాప్.. వాష్.. రిలీఫ్

(5వ పేజీ తరువాయి)

కలిసే కూడళ్లలో సిగ్నలింగ్ వ్యవస్థ ఉంది. మిగిలిన ప్రాంతాల్లో ఇది లేదు. నాలుగు రహదారుల కూడలి ఉందన్న విషయం డ్రైవర్లకు తెలియజేయడానికి ఇండికేటర్స్ మాత్రమే ఉన్నాయి.

దూరప్రాంతాల నుంచి ప్రయాణం

వేల కిలోమీటర్ల దూరం నుంచి గూడ్స్ వాహనాలు, భారీ లారీలతో వస్తున్న డ్రైవర్లు విశ్రాంతి లేకపోవడంతో అలసటకు లోనవుతున్నారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ గేట్లకు సమీపాన విశ్రాంతి గదుల సముదాయాలు ఉన్నప్పటికీ కొంతమంది మాత్రమే ఉపయోగించు కుంటున్నారు. కొంత మంది రహదారులకు పక్కన వాహనాలను ఆపి వాటిలో నిద్రపోతున్నారు. ఇంకొంతమంది డ్రైవర్లు మాత్రం దూరాన్ని, సమయాన్ని ఆదా చేసుకోవాలనుకుంటున్నారు. అవిశ్రాంతంగా వాహనాలను నడపడంతో అలసటకు గురవుతున్నారు. కంటి రెప్పలు వాలుతున్నా వాహనాలను మాత్రం ఆపడం లేదు. ఏదో ఒక విధంగా ముందుకు వెళ్దామనుకుని ప్రమాదాలకు కారణమవుతున్నారు. పాదచారులు, ఆటోప్రయాణికులు, ద్విచక్ర వాహనదారుల ప్రాణాలు తీస్తున్నారు.

ఎస్‌డబ్ల్యూఆర్ అమలు ఇలా..

వేల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న లారీలు, కంటైనర్ల డ్రైవర్లను కాసేపు ఒక పక్కకు ఆపుతారు. నిద్ర రాకుండా ముఖం కడిగిస్తారు. ఇంకా రెప్పలు వాలుతుంటే ఎక్కడో ఒక చోట పడుకోబెడతారు. ఇదీ పోలీసులు జాతీయ రహదారులపై అమలు చేస్తున్న ప్రణాళిక. దీనికి స్టాప్, వాష్, రిలీఫ్ అని నామకరణం చేశారు. కొద్దిరోజులుగా అమలు చేస్తున్న ఈ ప్రణాళికను మరింత విస్తృతంగా అమలు చేయాలని పోలీసులు నిర్ణయించారు. నాలుగు రోజుల క్రితం 24 గంటల వ్యవధిలో ఎన్టీఆర్ జిల్లాలో మూడు రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారులపై జరిగాయి. ఈ ప్రమాదాల్లో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాలన్నీ అర్ధరాత్రి జరగడంతో ఎస్‌డబ్ల్యూఆర్ (స్టాప్, వాష్, రిలీఫ్)ను ముమ్మరంగా అమలు చేయాలని భావిస్తున్నారు. జాతీయ రహదారులు ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక హైవే పెట్రోలింగ్ బృందం ఉంటుంది. ఇందులోని పోలీసులు జాతీయ రహదారులపై పెట్రోలింగ్ నిర్వహిస్తారు. వాళ్లంతా అర్ధరాత్రి రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు జాతీయ రహదారిపై ముఖ్యమైన ప్రదేశాల్లో వాహనాలను నిలుపుదల చేస్తున్నారు. డ్రైవర్లకు ముఖం కడుక్కోవడానికి నీరు సమకూర్చుతున్నారు. తాగడానికి టీ ఇస్తున్నారు. సమీపాన ఉన్న ఖాళీ ప్రదేశాల్లో వాహనాలను నిలుపుదల చేయించి విశ్రాంతి తీసుకోవాలని చెబుతున్నారు. ఈ ప్రణాళికను నిత్యం అమలు చేయడం వల్ల జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

గొల్లపూడి పంచాయతీకి జాతీయ అవార్డు

(5వ పేజీ తరువాయి)

దక్కింది. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి సొంత ఆదాయ వనరులతో అభివృద్ధి చేపట్టిన పంచాయతీల కేటగిరిలో ఆత్మ నిర్భర్ కింద గొల్లపూడికి అవార్డు దక్కడం విశేషం. ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దివస్ రోజున బిహార్‌లోని మధుబానిలో అవార్డులు పంపిణీ చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా పంచాయతీలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ప్రత్యేకాధికారుల శ్రమ ఫలితమే!

విజయవాడ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న గొల్లపూడి పంచాయతీని జనాభా ప్రాతిపదికన గొల్లపూడి, జక్కంపూడి, రామరాజ్‌నగర్ అని మూడు పంచాయతీలుగా విభజించాలని గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులే కోర్టును ఆశ్రయించారు. ఈక్రమంలో రాష్ట్రంలో 2021 ఏప్రిల్‌లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గొల్లపూడి పంచాయతీని విభజించే అంశం కోర్టులో ఉన్న కారణంగా గొల్లపూడి పంచాయతీకి ఎన్నికలు జరగలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేకాధికారుల పాలనలో గొల్లపూడి ఉంది. ఏ పంచాయతీకి అయినా సర్పంచ్‌ల పాలనలో ఇప్పటి వరకు అవార్డులు రావడం చూసి ఉంటారు. అయితే ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీకి అవార్డు దక్కడం ఇదే ప్రప్రథమంగా చెప్పవచ్చు. ప్రత్యేకాధికారుల పాలనలో అంత అవినీతి జరిగిందని.. ఇంత అవినీతి జరిగిందని అనేక పంచాయతీల్లో నిధుల గోల్‌మాల్ గురించి వింటుంటాం. అయితే అందుకు పూర్తి భిన్నంగా నిజాయతీ గల అధికారుల శ్రమ ఫలితంగా గొల్లపూడికి దేశంలోనే అవార్డు రావడంతో స్థానికులతో పాటు పంచాయతీకి ప్రత్యేకాధికారులుగా పని చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గొల్లపూడి పంచాయతీలో అపార్ట్‌మెంట్స్, షాపింగ్ మాల్స్, హౌస్ ట్యాక్స్, స్టాంప్ డ్యూటీ ఇతర ట్యాక్స్‌ల ద్వారా ఏడాదికి కోట్ల రూపాయల ఆదాయం ఉంటుంది. ప్రజల్లో చైతన్యం కలిగించి సొంత ఆదాయ వనరులను సృష్టించుకొని ఆ నిధులతో పంచాయతీని అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపినందుకు గాను గొల్లపూడి పంచాయతీకి అవార్డు దక్కింది.

జీవనది.. దీనస్థితి


(5వ పేజీ తరువాయి)

ఎప్పుడూ నిండుకుండలా కనిపిస్తుంది. ముక్త్యాల, వేదాద్రి గ్రామాల దగ్గర కృష్ణానది వెడల్పు చాలా తక్కువగా ఉంటుంది. కానీ, నదిలో లోతు ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇక్కడ నీరు నిల్వ ఉండి నిండుకుండను తలపిస్తుంది. ఈ ప్రాంతంలో మాత్రం కృష్ణానదిలో ఏడాది పొడవునా నీళ్లు కనిపిస్తాయి. కానీ, దిగువన చందర్లపాడు మండలంలో మాత్రం పరిస్థితి దారుణంగా ఉంటుంది. చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల, ఉస్తేపల్లి దగ్గర మాత్రమే నీరు కనిపిస్తుంది. అక్కడి నుంచి దిగువన మాత్రం నీరుండదు. ఈ ప్రాంతంలో నదీ ప్రవాహం పాయలుగా చీలుతుంది. ఈ పాయలోనే నీళ్లు కనిపిస్తాయి. ఈ పాయ నుంచి నదీ ప్రవాహం గుంటూరు జిల్లా వైపు వెళ్తుంది. దీనివల్ల చందర్లపాడు మండలం కాసరబాద, పొక్కునూరు, కొడవటికల్లు, పున్నవెల్లి, వెలది కొత్తపాలెం, పోపూరు, విభరింతలపాడు, ఏటూరు, కంచికచర్ల మండలం మున్నలూరు, కునికినపాడు, చెవిటికల్లు, గనిఆత్కూరు, కొత్తపేట, ఇబ్రహీంపట్నం మండలం దాములూరు, కొటికలపూడి, మూలపాడు, కిలేశపురం, జూపూడి గ్రామాల వరకు నదిలో ఇసుక తప్ప నీరు కనిపించట్లేదు. ఎన్టీఆర్ జిల్లా వైపు నదిలో విచ్చలవిడిగా ఇసుక తీయడం వల్లే నదీ పాయల ప్రవాహం గతి తప్పింది. ప్రవాహం గతి తప్పటమే కాకుండా ఏకపాయగా మారింది. ఈ పాయ గుంటూరు వైపు మరలటంతో ఇటు వైపు పూర్తిగా నది నీరే లేకుండా కనిపిస్తోంది. గుంటూరు నుంచి వెళ్లే ఏకపాయ ద్వారానే కాస్తో, కూస్తో ప్రకాశం బ్యారేజీకి నీరు చేరుతోంది.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	124, 133, 144
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 420



ఏజీపీగా సీనియర్ న్యాయవాది ఎస్టీజీ నీరజ

గన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా గన్నవరానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎస్టీజీ నీరజను నియమిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 133 విడుదల చేసింది. ఉత్తర్వులను అందుకుని ఆదివారం స్థానిక విలేకరులతో నీరజ మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో 32 ఏళ్ల అనుభవం ఉందని, 2012 నుంచి 2017 వరకు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా పని చేశానని తెలిపారు. తిరిగి రెండోసారి ఏజీపీగా అవకాశం కల్పించడంపై సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతానని, ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ ప్రజలకు న్యాయపరమైన సేవలందిస్తానని తెలిపారు. నీరజను పలువురు న్యాయవాదులు అభినందించారు.



ఏఐబీఈఏ ఫౌండేషన్ డే సందర్భంగా వీరవల్లి పీఏసీఎస్ వద్ద జెండా ఎగురవేసిన జిల్లా కార్యదర్శి రాజేశ్వరరావు

బ్యాంకు ఉద్యోగుల హక్కుల సాధనే ఏఐబీఈఏ లక్ష్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏఐబీఈఏ పని చేస్తోందని పీఏసీఎస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వీరపనేని రాజేశ్వరరావు తెలిపారు. వీరవల్లి పీఏసీఎస్ ఆవరణలో ఆదివారం ఏఐబీఈఏ 80వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన జెండా ఎగురవేశారు. ఉద్యోగ భద్రతతో కూడిన వేతనాలు, ఉద్యోగుల సమస్యలపై 8 దశాబ్ధాలుగా సమష్టి పోరాటం చేస్తున్న అసోసియేషన్ ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఒక్కటేనని ఆయన తెలిపారు. వీరవల్లి పీఏసీఎస్ సిబ్బంది ఆనంద్, సహకార సంఘాల సీఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంతెన హైస్కూల్ 1977-78 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కంకిపాడు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మంతెన జిల్లా పరిషత్ పాఠశాల 1977-78 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి టి.రామకృష్ణ, అన్నే గోపాల అధ్యక్షత వహించారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగాపలకరించుకున్నారు. అప్పటి లెక్కలు మాస్టారు మండవ కోటేశ్వరరావు, తెలుగు మాస్టారు పెద్ది అమరలింగేశ్వరరావు దంపతులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పూర్వ విద్యార్థులు తీర్మానించారు. సమ్మేళనానికి కృషి చేసిన శేషు, ఏసుపాదం, పాపారావు, వసుధను అభినందించారు.



చుక్కారామయ్య స్మారక స్ఫూర్తి అవార్డు అందుకుంటున్న ఎంకే బాబు

ఎంకే బాబుకు చుక్కా రామయ్య స్మారక అవార్డు

ఉయ్యూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ఎంకే గ్రూపు డైరెక్టర్ ఎంకే బాబుకు హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ చుక్కారామయ్య స్మారక స్ఫూర్తి అవార్డు అందించింది. బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తించి హైదరాబాద్‌లో ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి ఈ అవార్డు అందించింది. ఎంకే బాబుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివరావు

అల్లాపురం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ రద్దు చేయాలి

గన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపురం పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావును సస్పెండ్ చేయటం సరికాదని ఎన్జీవోస్ అసోసియేషన్ గన్నవరం తాలూకా యూనిట్ అధ్యక్షుడు వి.సాంబశివరావు అన్నారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటూ సేవలందిస్తున్న ఉద్యోగులను చిన్న చిన్న కారణాలు చూపి సస్పెండ్ చేయటం సరికాదన్నారు. పన్ను వసూళ్లు 57శాతం మాత్రమే చేశారని సాకుతో సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మరోసారి పరిశీలించి సస్పెన్షన్ రద్దు చేయాలని కోరారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కంకిపాటి వెంకటేశ్వరరావు, శివకుమార్, నాగమల్లేశ్వరరావు, నాంచారయ్య శ్రీనివాసరావు, రాంబాబు, సీతారాం పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి) : వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను ప్రారంభించారు. ట్రస్టీ కాకాని వెంకటేశ్వరరావు అరుణ దంపతులు సమర్పించిన పట్టు వస్త్రాలతో స్వామిని పెండ్లి కూమారుడిగా అలంకరించారు. ఈవో వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ ట్రస్టీలు కాకాని అరుణ బాబు, తవ్వా పూర్ణచంద్రరావు, ప్రముఖులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ 23న

ఉంగుటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ఆముదాలపల్లిలో ఈనెల 23వతేదీన ఉదయం 7.52 గంటలకు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేదపండితుడు రంగాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుత్తా అనిల్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 11 గంటలనుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





పెనమలూరులో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కంకిపాడులో అన్నదానం చేస్తున్న టీడీపీ నేతలు



రంగన్నగూడెంలో కేక్ కట్ చేస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ, వేణుగోపాల్

దార్శనికుడు చంద్రబాబు

● ఘనంగా సీఎం 75వ జన్మదిన వేడుకలు

గన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు దార్శనికుడు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. టీడీపీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి 75 కేజీల కేకును కట్ చేశారు. నాయకులు జాస్తి శ్రీధర్, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, దయాల రాజేశ్వరరావు, బోడపాటి రవికుమార్, మూల్పూరి సాయి కల్యాణి, మేడేపల్లి రమా, కోటగిరి వరప్రసాద్, ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, గొడ్డళ్ల చిన రామారావు, గూడవల్లి నర్సయ్య, రామినీడు బసవపూర్ణయ్య, యనమదల సతీష్, జనసేన నేత చలమలశెట్టి రమేష్ బాబు పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పీఆర్‌కె ఫౌండేషన్ ఛైర్మన్ పి.రామకృష్ణ ఆధ్వర్యంలో వంద మంది కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ నిడమర్తి సౌజన్య, కాసర్నేని రంగబాబు, టీఎస్ఆర్కే ప్రసాద్, జాస్తి తాతారావు పాల్గొన్నారు.

జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..

టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు కేకు కట్ చేశారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, మూల్పూరి వెంకటరత్నం, ఉమావరప్రసాద్, హేమంత్ కోటేశ్వరరావు, గొంది సాంబశివరావు, సీనియర్ న్యాయవాదులు గూడపాటి లక్ష్మీ నారాయణ, కేవీ రమణ పాల్గొన్నారు.

భవిష్యత్ నిర్దేశకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే బోడె

పెనమలూరు: అపార అనుభవం, రాష్ట్ర స్థితిగతులు పూర్తిగా తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశకుడని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పెనమలూరు, పోరంకి, యనమలకుదురు, పెదపులిపాక తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పెనమలూరులో అభిమానులు ఏర్పాటు చేసిన 75 కిలోల భారీ కేకును ఆయన కట్ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, మారుపూడి ధనకోటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, యువనేత బోడె వెంకట్రాం. అంగిరేకుల మురళి, షేక్ బుజ్జి, మునిసిపల్ కమిషనరు భవానీ ప్రసాద్, మొక్కపాటి శ్రీనివాస్, అనంతనేని ఆజాద్, శొంఠి శివరాంప్రసాద్, ముసునూరు శ్రీనివాసరావు, శ్రీధర్, గుజ్జర్లపూడి బాబూరావు పాల్గొన్నారు.



చంద్రబాబు విజన్‌తో రాష్ట్రాభివృద్ధి : చలసాని

హనుమాన్‌జంక్షన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయన విజన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని అంజనేయులు అన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి ఆశ్రమ దివ్యాంగులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా చలసాని ఆంజనేయులు అల్పాహారం అందించి దుస్తులు పంపిణీ చేశారు. దివ్యాంగుల సమక్షంలో చలసాని ఏర్పాటు చేసిన కేక్‌ను చింతమనేని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, మట్టా శ్రీను, గారపాటి రామసీత,యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

● జంక్షన్ సెంటర్‌లో టీడీపీ బాపులపాడు మండల కమిటీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు భారీ కేక్ కట్ చేశారు. బిళ్లనపల్లి టీడీపీ నాయకుడు కూచిపూడి కిషోర్ అన్న సంతర్పణ నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో మూల్పూరి సాయికల్యాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంక్షన్ టీడీపీ కార్యాలయంలో అట్లూరి శ్రీనివాసరావు కేక్ కట్‌చేశారు. మూల్పూరి సాయికల్యాణి, మొవ్వా వేణుగోపాల్, చిన్నాల లక్ష్మీనారాయణ,వడ్డిల్లి లక్ష్మి, పొట్లూరి ఫణీంద్ర, చెరుకూరి హరికృష్ణ పాల్గొన్నారు.

●**ఉయ్యూరు:** టీడీపీ ఉయ్యూరు పట్టణ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, కేక్ కట్‌చేశారు. వాసు, సత్యనారాయణ, జయదేవ్, సుబ్బారావు, అనుమోలు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

●**పెనమలూరు :** కానూరు వృద్ధాశ్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు నేతృత్వంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేకును కట్ చేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు స్వయంగా ఆయన అన్నం వడ్డించారు. నాయకులు షేక్ బుజ్జి, మాదు శోభన్, కాట్రగడ్డ లీలాప్రసాద్, రమేష్, రియాజ్, గుంటుపల్లి శ్రీనివాస్, కొండలు, ఇమాం పాల్గొన్నారు.

● టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బొప్పన హరికృష్ణ, గూడవల్లి నరసయ్యలు కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పోలిశెట్టి రమణ, గుజ్జర్లపూడి బాబూరావు, దాసరి మహేష్, పరుచూరి నరేష్, దేవినేని శ్రీను, చైతన్య, సాయి గోకుల్, సత్యానందం పాల్గొన్నారు.

బాపులపాడు మండలంలో..

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలంలోని కొత్తపల్లిలో టీడీపీ నాయకులు వల్లూరిపల్లి రామకృష్ణప్రసాద్, అక్కినేని రవి ఆధ్వర్యంలో, కాకులపాడులో చలసాని శ్రీనివాస్, తాడంకి స్వామిదాసు, మల్లవల్లిలో యనమదల వెంకయ్యారావు, అక్కినేని కృష్ణాజీ, వీరవల్లిలో లంక సురేంద్ర మోహనబెనర్జీ, కలపాల శ్రీధర్, రంగన్నగూడెంలో ఎనెస్పీ ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, మొవ్వా వేణుగోపాల్, వేలేరులో వేములపల్లి శ్రీనివాసరావు, అవిర్నేని భవానిశంకర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎస్ఎస్‌పాలెం, బిళ్లనపల్లి, కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, పెరికీడు, దంటగుంట్ల, బొమ్ములూరు గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. కానుమోలులో రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివరాయల్ మొక్క నాటారు. చెడుగొండి శివశంకర్, దన్నే దుర్గారావు పాల్గొన్నారు.

● **కంకిపాడు:** ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రాచూరి చిరంజీవి, సుదిమళ్ల రవీంద్ర, పులి కామేశ్వరరావు, యలమంచిలి కిషోర్‌బాబు, వెంకటరమణ, పులి శ్రీనివాసరావు, చలవాది రాజ, ఏనుగ జయప్రకాష్ పాల్గొన్నారు. తెన్నేరులో టీడీపీ నాయకులు యార్లగడ్డ రాజా, కుటుంబరావు, నాని, చిలకలపూడి సత్యనారాయణ పాల్గొన్నారు. గోసాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అనాథ శరణాలయంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఉప్పలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య, చలసాని రాధాకృష్ణమూర్తి, పడవల మధుసూదనరావు, కొండవీటి శివయ్య, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

●**విజయవాడ రూరల్:** నున్న చెరువు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు.



ఆర్సీఎం చర్చిలో క్రీస్తు విగ్రహానికి ఫాదర్ నూతలపాటి కిషోర్ పుష్పాంజలి



ఈస్టర్ పండుగ సందర్భంగా జంక్షన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వాసులు

భక్తిశ్రద్ధలతో పునరుత్థాన వేడుక

ఉంగుటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గుడ్‌ఫ్రైడే రోజు శిలువపై ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు మానవాళిని కాపాడేందుకు మరణాన్ని జయించి మూడో రోజు సమాధి నుంచి సజీవుడై లేచి వచ్చాడని, ఆ కరుణామయుని బోధనలు, చూపిన మార్గం ప్రజలందరికీ అనుసరణీయమని ప్రధాన యాజకుడు, మేరీమాత కపూచియన్ ప్రొవిన్షియల్ ప్రొవిన్స్ ప్రత్తిపాటి మరియదాసు అన్నారు. పెదఅవుటపల్లిలోని బ్రదర్ జోసఫ్‌తంబి పుణ్యక్షేత్రంలో రెక్టర్ రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున వరకు ఏసుక్రీస్తు రాకను స్వాగతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతగురువులు దివ్యసందేశాలు అందించారు. ఫాదర్లు అభిలాష్, రమేష్, మతపెద్దలతోపాటు పరిసరప్రాంతాలనుంచి అధికసంఖ్యలో క్రైస్తవ భక్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

జంక్షన్‌లో క్రైస్తవుల ర్యాలీ

హనుమాన్‌జంక్షన్: జంక్షన్‌లోని పలు చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏపూరు డివైన్ ఫ్లేమ్ మినిస్ట్రీస్ చర్చి ఫాదర్ చార్లెస్ ఆధ్వర్యంలో క్రైస్తవులు జంక్షన్ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. విజయవాడ రోడ్డులో రహదారిపై మోకరిల్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

కేసరపల్లిలో..

గన్నవరం : మండలంలో ఈస్టర్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఆదివారం జరుపుకొన్నారు. కేసరపల్లి ఆర్సీఎం చర్చిలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కిషోర్ దివ్యబలిపూజను సమర్పించారు. యేసుక్రీస్తు శిలువ వేయబడి తిరిగి మూడో రోజు లేచారని, మరణాన్ని జయించారని సందేశమిచ్చారు. పాస్కా క్యాండిల్‌ను వెలిగించి క్రీస్తు విగ్రహానికి పూలమాలలు వేశారు. ముస్తాబాద, కొండపావులూరు ఆర్సీఎం చర్చిలలో ఫాదర్లు జోసఫ్, సురేష్ సందేశమిచ్చారు.



తంబి పుణ్యక్షేత్రంలో దివ్యసందేశాన్ని అందిస్తున్న ప్రావిన్స్ ప్రత్తిపాటి మరియదాసు


పుట్టగుంట సతీష్‌కు పరామర్శ

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్‌ను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. పుట్టగుంట సతీష్‌కుమార్ మామయ్య ఓలేటి వెంకటసత్యనారాయణ ఇటీవల దివంగతులయ్యారు. ఆయన దశదిన కార్యక్రమం కాకాని కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎంపీ మాగంటి బాబు, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, రిటైర్డు అడిషనల్ ఎస్పీ వి.గోపాలకృష్ణ, పలువురు లయన్స్ క్లబ్ జిల్లా ప్రముఖులు, స్థానిక పుర ప్రముఖులు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని ఓలేటి వెంకట సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

అల్లాపురంలో రూ.1.10 కోట్లతో అభివృద్ధి

గన్నవరం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : అల్లాపురం పంచాయతీలో నాలుగేళ్లలో రూ.1.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్నబాబు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పంచాయతీ అభివృద్ధికి దాతలు కూడా ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. సమష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించానన్నారు. రూ.25 లక్షలతో పక్కా డ్రెయినేజీ నిర్మాణం, రూ.6 లక్షలతో గ్రావెల్ రోడ్లు, రూ.2 లక్షలతో బోర్‌వెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీలో రూ.13లక్షలతో రోడ్లు నిర్మించామన్నారు. రూ.35లక్షలతో సచివాలయ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. నిధులు కొరత వల్ల సగంలో పనులు ఆగాయన్నారు. రూ.లక్షతో ఎల్ఈడీ లైట్లు వేశామన్నారు. పంచాయతీ, ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

కలెక్టర్ ఆదేశించినా బాగుపడని రోడ్డు!



అధ్వానంగా వేమండ-కలవపాముల రోడ్డు

(ఆంధ్రజ్యోతి-ఉంగుటూరు)

వేమండ-కలవపాముల మధ్య మూడు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. తారు కొట్టుకుపోయి కంకర పైకి తేలింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే గుంతల్లో నీరుచేరి ఎక్కడ గొయ్యి ఉందో తెలియక ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలంటూ పలుమార్లు అధికారుల కు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడే లేడని గ్రామస్థులు చెబుతున్నారు. రోడ్డు దుస్థితిని ఇటీవల మానికొండ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ డీకే బాలాజీ దృష్టికి తీసుకెళ్లగా, వెం టనే స్పందించిన ఆయన ఆ రోడ్డును పరిశీలించి అంచనాలు రూపొందించి పంపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఏ అధికారి రోడ్డును పరిశీలించలేదని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో బీటీ రోడ్డు నిర్మాణానికి 2.50 కోట్ల అంచనా వ్యయంతో నాబార్డ్ హెడ్‌ఆఫీస్‌కు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

\- రాఘవేంద్ర, ఏఈఈ

నివేదిక పంపుతాం

కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు సోమవారం రోడ్డును పరిశీలించి ప్రతిపాదనలతో కూడిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపుతాం.

\- శ్రీనివాసరావు, డీఈఈ



బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	124, 133, 144
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 420



సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో భక్తుల రద్దీ

మోపిదేవి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తు లతో కిటకిటలాడింది. భక్తులు స్వామి దర్శనం కోసం బారులుతీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదివారం ప్రత్యేకత కావటంతో స్వామివారికి వివిధ సేవా రుసుముల ద్వారా ఒక్క రోజే రూ.9,41,243 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.



బందరులో చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేసిన కొనకళ్లతో తెలుగు మహిళలు



కొడాలిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



చల్లపల్లిలో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నేతలు

విజనరీ నేత చంద్రబాబు

● ఘనంగా సీఎం 75వ జన్మదిన వేడుకలు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం బస్టాండ్ సెంటర్‌లోని టీడీపీ పార్లమెంటు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కొనకళ్లతో పాటు కుంచే నాని, బుల్లయ్య, గోపు సత్యనారాయణ, బాబాప్రసాద్, బచ్చుల బోసుబాబు, లంకిశెట్టి నీరజ, కరెడ్ల సుశీల, లంకే శేషగిరి, మరకాని పరబ్రహ్మం, లంకే నారాయణప్రసాద్, అక్కుమహంతి రాజా, బత్తినదాసు తదితరులు కేక్ కట్ చేశారు. అసెంబ్లీ నియోజక వర్గ టీడీపీ కార్యాలయంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గొర్రెపాటి గోపీచంద్ కోస్తా మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. చిన్నాపురంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో సర్పంచ్ కాగిత గోపాలరావు, తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగురైతు నాయకులు పాల్గొన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ హసీంబేగ్ 15వ డివిజన్‌లో కేకు కట్ చేశారు. పేదలకు వస్త్రదానం చేశారు. పి.వి.ఫణికుమార్, అబ్దుల్ అజీమ్, వాడపల్లి మహేష్, వెంకటదాసు, అక్బర్ పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగు మహిళలు లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, వసంతకుమారి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా సర్కిల్‌పేట సచివాలయం వద్ద బొడ్డు శ్రీను ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఎస్ఎన్ గొల్లపాలెంలో చంద్రబాబు చిత్రపటానికిగుంటుపల్లి జయకుమార్ తదితరులు పాలాభిషేకం చేశారు. **పెడన** : బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కేకు కట్ చేశారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని ప్రశంసించారు. యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, పడవల పైడేశ్వరరావు, కమ్మగంటి బాబు, కర్ణా మోహనరావు, వాసా సాంబశివరావు, వీణం శ్రీనివాస్, ఖుర్షిద్‌బేగం, బెజవాడ నాగరాజు, పరసా జితేంద్ర, ఎలిగట్ల ప్రసాద్, గుల్లంకి మాధవ పాల్గొన్నారు. తోటమూల కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కేకు కట్ చేసి చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో ఆయన పేదలు, వికలాంగులకు అన్నదానం చేశారు. బొడ్డు వేణుగోపాలరావు, అర్జా వెంకటనగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్ పాల్గొన్నారు. కృత్తివెన్ను : కృత్తివెన్ను టీడీపీ కార్యాలయంలో కేక్ చేసి స్వీట్స్ పంచారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు



అవనిగడ్డలో విక్కుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో..



పెడనలో బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో..

పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, కూనసాని చిన్నా, చిలుకూరి చంద్రశేఖర్, కూనసాని శ్రీనివాసరావు, చేకూరి వెంకట్రావు, అధికారి అప్పి, నడకుదుటి అంజనేయులు, కూనసాని అశోక్,పిన్నెంటి రాంబాబు, మూటూరి పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ రూరల్ : సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా మండల టీడీపీ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, మహిళలకు చిట్టా ప్రసాద్ ద్వారా అన్నదానం నిర్వహించారు. బచ్చు వెంకటనాథ్, చందా నరసింహారావు, అవనిగడ్డ ప్రకాశం, కోట సాయి, మేడేపల్లి పృథ్వీరాజ్, తోట సూర్యం, కౌతవరపు వెంకటేశ్వరరావు, రాజబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక** : నాగాయలంక ప్రధాన కూడలిలో మండల టీడీపీ అధయక్షుడు మెండు లక్ష్మణరావు కట్ చేసి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. బండ్రెడ్డి మల్లిఖార్జునరావు, తలశిల వెంకట నరసింహారావు, లకనం నాగాంజనేయులు, ఉప్పల ప్రసాద్, కైతేపల్లి అంకాలు పాల్గొన్నారు. తలగడదీవి బీసీ వసతిగృహంలో వర్రే రాంబాబు కేకు కట్ చేసి విద్యార్థినులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. **కోడూరు** : మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూతబోయిన శ్రీనివాసరావు, అప్పికట్ల రవీంద్ర, పిల్లి మల్లిఖార్జునరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, ఉల్లి శేషగిరిరావు, దామెర్ల నారాయణ, కాగిత రామారావు, గుడిసేవ సూర్యనారాయణ, కోట రాంబాబు, కొండవీటి సునీత, గోగినేని సోమశేఖర రావు, బొలిశెట్టి విఠల్ రావు, అద్దంకి పాండురంగా రావు, వేములపల్లి శ్రీకృష్ణ పాల్గొన్నారు. **మోపిదేవి** : మండల పార్టీ అధ్యక్షుడు నడకుదుటి జనార్ధనరావు, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావులు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కడవకొల్లు సీతారామాంజనేయులు, దిడ్ల జానకి రాంబాబు, గొర్రెపాటి దుర్గానాగేశ్వరరావు, డొకి పర్తి బాలకోటేశ్వరరావు, చందన రంగారావు, బల్లా సీతారామ ప్రసాద్, పూషడపు రత్నగోపాల్, జి.శివరామ కృష్ణ పాల్గొన్నారు. **ఘంటసాల** : గ్రామాల్లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొడాలిలో టీడీపీ నేతలు తుమ్మల జనార్ధనబాబు, తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ కేక్ కట్ చేశారు. వేమూరి సాయి వెంకట రమణ, పరిశె చలపతి, గుత్తికొండ వరప్రసాద్, వీరంకి నాగరాజు, కంఠమనేని రాజగోపాల్, పాటిబండ్ల నరేష్, కంఠమనేని చిన్నా తదితరులు పాల్గొన్నారు. ఘంటసాలలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ కేక్ కట్ చేశారు. గొర్రెపాటి శ్రీనివాస్, సోలే శ్రీను, యోహాను తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో టీడీపీ నేత తాడికొండ చిన్నా ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ శీలం శ్రీనివాసరావు, కుంపటి చిట్టిబాబు, కొండవీటి నాని, సీతారామరాజు, తోడేటి సుధీర్ పాల్గొన్నారు. **అవనిగడ్డ** : విక్కుర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో చంద్రబాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. 75 కిలోల కేక్ కత్తిరించి అభిమానులకు పంచిపెట్టారు. రిటైర్డ్ సీఈ పసుపులేటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బాబురావు, ప్రముఖులు ముమ్మారెడ్డి రామారావు, ముళ్లపూడి నాగేశ్వరరావు, పెద్ది భాస్కరరావు, రాజనాల మాణిక్యాలరావు, అబ్దుల్ హజీజ్, దాసి హజీ బాబు, విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, విక్కుర్తి రాంబాబు, నాంచారయ్య, బర్మా బుజ్జి తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ ఆటో స్టాండ్ వద్ద జరిగిన చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొని కేక్ కత్తిరించి అభిమానులకు పంచిపెట్టారు. తలశిల స్వర్ణలత, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలవర్ధిరావు, వెంకట్రామ్, కూటమి నేతలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు నేతృత్వంలో తలశిల స్వర్ణలత కేక్ కత్తిరించగా, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు చల్లపల్లిలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ కేక్ కట్‌చేశారు. డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న, నాదెళ్ల నరసయ్య, పరిశె మౌళి, రావి చిట్టి, కొడాలి మురళి, జల్లూరు ప్రసాద్, వాసిరెడ్డి రాకేష్, బళ్లా వాసు, షేక్ సిలార్, తాతా ప్రదీప్, తుటారం ప్రసాద్, రావి రాజు, వరదా హరిగోపాల్, తుమ్మలగుంట గోపాలకృష్ణ, మేడికొండ రవిబాబు, నర్రా చిన్ని తదితరులు పాల్గొన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొకినాల కృష్ణ, బుల్లా కిషోర్, దిరిశం వెంకట్రావ్, ఎబి.శంకరరావు తదితరులు రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

ఆయుష్య హోమం

మచిలీపట్నం టౌన్ : చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని ఉల్లింగిపాలెంలోని ఆలయంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో ఆయుష్యహోమం నిర్వహించారు. చంద్రబాబుకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ హోమం నిర్వహించారు. గోపీచంద్, కుంచే నాని, బచ్చుల బోసుబాబు, లోగిశెట్టి వెంకటస్వామి, నాగ సాయిశర్మ, శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మండలి పూజలు

మోపిదేవి: భవిష్యత్ తరాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అవసరమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పుట్టిన రోజు సందర్భంగా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఆదివారం చంద్రబాబు పేరిట పూజలు నిర్వహించారు. మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



మణిప్రభాకరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

మణిప్రభాకరరావు జీవితం ఆదర్శం

చల్లపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : సమాజంలోని నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులను ఎందరినో తీర్చిదిద్దిన విద్యాదాత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు జీవితం ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు సంతాపసభ చంద్రరాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. తొలుత మణిప్రభాకరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ, రాష్ట్రపతి నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మణిప్రభాకరరావు నిజ జీవితంలో పేదవిద్యార్థుల పాలిట ఆపబాంధవునిగా నిలిచారన్నారు. 150 మంది విద్యార్థులు ఆయన వ్యక్తిగత సహకారంతో విద్యావంతులుగా ఎదిగి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వారా సమాజసేవ చేశారన్నారు. క్రీడాభివృద్ధికి సహకారం అందించారన్నారు. జీవించినంత కాలం సమాజసేవ చేసిన ఆయన మరణించిన తర్వాత భౌతికకాయాన్ని వైద్యశాలకు అందించటం ద్వారా జీవితానంతరం కూడా వైద్యవిద్యార్థులకు ఉపయోగపడ్డారని కొనియాడారు. సీపీఐ నేత మల్లుపెద్ది అజయ్ అధ్యక్షతన జరిగిన సంతాపసభలో విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీహరి, స్వచ్ఛ చల్లపల్లి సారది డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, సీపీఐ నేత హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, విశ్రాంత ఈవో ఆర్డీ దాసి సీతారామరాజు, మణిప్రభాకరరావు కుటుంబ సభ్యులు, శిష్యబృందం తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చారిత్రక వారసత్వ స్మరణను జయప్రదం చేయండి



ఘంటసాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాలలో సోమవారం ఉదయం జరిగే చారిత్రక వారసత్వ స్మరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్ఆర్ఐ రంగనాథ్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం సంత మార్కెట్ సమీపంలో ఉన్న మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎన్ఆర్ఐ రంగనాథ్ బాబు మాట్లాడుతూ 1967 ఏప్రిల్ 21వ తేదీన మధుర గాయకుడు ఘం టసాల వెంకటేశ్వరరావు ఘంటసాల విచ్చేసి మూడు గంటలపాటు కచేరి నిర్వహించారన్నారు. ఆ రోజును పురస్కరించుకుని ఘం టసాల గ్రామంలో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రముఖ రేడియో కళాకారుడు భలే వెంకటేశ్వరరావును ఎన్ఆర్ఐ ఘనంగా సత్కరించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ, యువిఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి వాసవీ క్లబ్ ఆర్థిక సాయం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : పేద యువతి సత్యవతి వివానికి వాసవీ క్లబ్ ప్రతినిధులు రూ. 22వేల నగదు, ఆరు చీరెలు, వెండి మెట్టెలు సాయం అందజేశారు. యెండూరి సురేష్, వేముల శిరీష, అన్నం అశోక్, తమ్మన అనూరాధ, జల్లూరి రాంబాబు, జయవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

పెడన, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెడన మండలం కొంకేపూడిలో జరిగింది. రాజులపాటి శ్రీను (40) ఈనెల 16న మద్యానికి డబ్బు లివ్వమని భార్య రుక్మిణిని అడిగాడు. ఈ విషయం వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఈనెల 18న తాగిన మత్తులో శ్రీను తన ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. శ్రీనును బంధువులు చికిత్స నిమిత్తం ఆటోలో బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ శనివారం రాత్రి శ్రీను మృతిచెందా డు. ఎస్సై బి. సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి ఖర్చులకు సాయం

గూడూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మల్లవోలు ముదిరాజ్‌పాలెంకు చెందిన గంజాల శేషగిరి ఆదివారం మృతి చెం దారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందచేసింది. అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ముద్దినేని వెంకటేశ్వ రరావు, కోలా వాసు, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

153 మందికి వైద్య పరీక్షలు

నాగాయలంక, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పర్ణశాల ప్రార్థనా మందిరం (ఘంటసాల)ఆధ్వర్యంలో పుల్లయ్యగారి దిబ్బ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ యక్కటి ప్రవళిక 153 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ప్రార్థనామందిరం ఆధ్వర్యంలో రూ.35 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. పాస్టర్ రాజు, విశ్వాసులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్రీస్తు పునరుత్థాన వేడుక..కొవ్వొత్తుల ప్రదర్శన

చల్లపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : క్రీస్తు పునరుత్థాన పండుగను లక్ష్మీపురం శివారు సాలిపేట ఆర్సీఎం చర్చిలో ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్సీఎం చర్చి ఫాదర్ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొవ్వొత్తుల ప్రదర్శన జరిపి క్రీస్తు శాంతి సందేశం అందించారు. దివిసీమలోని 12 గ్రామాల ఉపదేశకులు, విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వందలాది మందికి అన్నసమారాధన జరిగింది. చల్లపల్లి, పరిసర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

అవనిగడ్డ : అవనిగడ్డలో ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పునరుత్థానుడై లేచిన సందర్భాన్ని పురస్కరించుకుని విశ్వాసులు కొవ్వొత్తుల ప్రదర్శనతో స్వాగతం పలికారు. ఆర్సీఎం చర్చి ఫాదర్ సురేష్ మెర్లో, నూజివీడు విచారణ గురువు మరియదాసు, ఫాదర్ విజయ్, బ్రదర్ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల : క్రీస్తు పునరుత్థాన దినోత్సవం (ఈస్టర్)ను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్సీఎం, గిల్గాలు, సీఎస్ఐ, సీబీసీఎన్‌సీ, పెంతెకోస్తు దేవాలయాల వద్ద ఆయా సంఘాల కాపరులు పునరుత్థాన వేడుకలు నిర్వహించారు. సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

నాగాయలంక : ఈస్టర్ వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వాసులతో కలసి మత బోధకులు గ్రామాల్లో స్తుతి కీర్తనలు పాడుతూ ర్యాలీలు నిర్వహించారు. ఆర్సీఎం చర్చి ఫాదర్ జాన్ బాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ సందేశాన్ని అందించారు.



కోడూరు ప్రధాన సెంటర్‌లో టీఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

కోడూరు : ఈస్టర్ పండుగ సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్‌లోని టీఎస్ఆర్ మార్ట్ వద్ద రెండు వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. టీఎస్ఆర్ గ్రూపు అధినేత తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, ఉల్లి శేషగిరిరావు, కొండవీటి సునీత, పిల్లి మల్లిఖార్జునరావు, పూతబోయిన శ్రీనివాసరావు, కోట రాంబాబు, వేముల వేలాద్రి, టీఎస్ఆర్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



ఆది వెలమ సంఘం ఆర్థిక సాయం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ఆదివెలమ సంఘం ఆధ్వర్యంలో బలరామునిపేటలోని సంఘ కార్యాలయంలో ఆదివారం పేద విద్యార్థులకు రూ.70 వేల ఆర్థిక సాయం అందజేశారు. మచిలీపట్నం ఆదివెలమ సంఘం మాజీ అధ్యక్షుడు పిల్లారిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోట సూర్యప్రకాశరావు, సూరత్ శ్రీనివాస్, పిళ్ళారిశెట్టి సత్యనారాయణ, మరకాని వాసు, మాదిరెడ్డి ఈశ్వర్ తదితరులు హాజరయ్యారు.

ఐదెకరాల గడ్డివామి దగ్ధం

ఘంటసాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : గోగినేనిపాలెం దళిత రామాలయం వద్ద కుంపటి వెంకటేశ్వరరావుకు చెందిన ఐదు ఎకరాల వరి గడ్డివామి అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఫైర్ అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.50 వేలు నష్టం జరిగినట్లు తెలిపారు.



ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ముమ్మనేని విరాళం

చల్లపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.30 వేల విరాళం అందించారు. పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌కు ఫాగింగ్ మిషన్ కోసం విరాళాన్ని ప్రిన్సిపాల్ మధుసూదనరావుకు అందచేశారు. తొలుత ఉప సర్పంచ్ నాని, టీడీపీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, ఆకుల స్వభూప్రసాద్ కేక్ కట్‌చేశారు

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : బలరామునిపేటలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సూర్యవాహనంపై పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను ఊరేగింపు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు గోవిందనామం పలుకుతూ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

చల్లపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లిలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఉచిత నేత్ర వైద్యశిబిరం, ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వాసవీక్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ వేముల శిరీష, సెక్రటరీ అన్నం అశోక్‌కుమార్, జడ్‌సి యండూరి జగన్మోహన్, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ వరదా హరిగోపాల్, ఆర్యవైశ్య పెద్దలు జల్లూరి ప్రసాద్, క్లబ్ ప్రతినిధులు గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావు, దింటకుర్తి జ్యోతి, తమ్మన సతీష్‌కుమార్, ప్రసాద్, సాయికుమారి, జూపూడి కిరణ్, ఉరిమి రమేష్, కోట పద్మావతి పాల్గొన్నారు.

మారెమ్మ సంబరం..అన్నదానం

మేకావారిపాలెంలో రావి వారి ఇలవేలుపు మారెమ్మ తల్లి సంబరం ఆదివారం వైభవంగా జరిగింది. రావి వారి కుటుంబీకులు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కుబడులు సమర్పించారు. భక్తులకు అన్నసమారాధన జరిగింది.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	124, 133, 144
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 420

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

గుడివాడ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, ఏ ఏ ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశముందో వివరించారు. ఎలక్ట్రికల్ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టూటౌన్ సీఐ సీహెచ్ నాగప్రసాద్, రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, ఎస్సైలు కె.శ్రీనివాసు, ఎస్ వీవీ సత్యనారాయణ, పీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈవీఆర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు అగ్నిమాపక సిబ్బందికి ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు. డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ రాజేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



గుడివాడలో కేక్ కట్ చేస్తున్న గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు



పామర్రు టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా





గరికపర్రులో రక్తదాన శిబిరం, పెదపారుపూడి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

దార్శనికుడు చంద్రబాబు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు దార్శనికుడు అని, రాష్ట్రాభివృద్ధి ఆయనతో సాధ్యమని వారు పేర్కొన్నారు. కేక్‌లు కట్ చేసి, మిఠాయిలు పంచారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

గుడివాడ/గుడివాడ రూరల్/గుడ్లవల్లేరు/నందివాడ/పెదపారుపూడి/పామర్రు/పమిడిముక్కల/తోట్లవల్లూరు/కూచిపూడి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): గుడివాడ ప్రజావేదికలో నిర్వహించిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏరియా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకల్లో కేక్‌ను రావి వెంకటేశ్వరరావు కట్ చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. గుడివాడ మండలం చౌటపల్లిలో టీడీపీ నాయకుడు అట్లూరి వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు వాసే మురళి, నాయకులు జగన్మోహనరావు, చీకటి శేషగిరి, కృష్ణారావు, వెనిగండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. టీడీపీ గుడ్లవల్లేరు మండల కార్యాలయం వెంకట రామకృష్ణా రైస్‌మిల్ ఆవరణలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు, పాలఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ వీబీకేబీ సుబ్బారావు(కొతవరం బాబూరావు)లు కేక్ కట్ చేశారు. పెదపారుపూడిలో గారపాటి వీర వెంకట నాగబాబూరావు ఆధ్వర్యంలో సీతారామస్వామి దేవాలయం వద్ద చంద్రబాబు పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. చాపరాల పుణ్యేశ్వరరావు, భాను, మల్లికార్జునరావు పాల్గొన్నారు. యలమర్రులో మండల నాయకులతో కలిసి సూపరనేని వెంకట సత్యనారాయణ కేక్ కట్ చేశారు. పూనుకొల్లు భాను, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వరరావు, మధు, చెరుకూరి మల్లికార్జునరావు, నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి రమేష్ పాల్గొన్నారు. నందివాడ బ్యాంక్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, టీడీపీ మండల అధ్యక్షుడు దానేసి సన్యాసిరావు కేక్ కట్ చేశారు.





నందివాడ, మొవ్వలో వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

నిత్యకృషీవలుడు చంద్రబాబు: ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

నిత్యకృషీవలుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. టీడీపీ పామర్రు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుమార్‌రాజా కేక్ కట్‌చేశారు. తొలుత దివంగత ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, కృష్ణాడెల్టాప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ పాల్గొన్నారు. నిమ్మకూరు, కొమరవోలు, బల్లిపర్రు గ్రామాల్లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పమిడిముక్కల మండలం హనుమంతపురంలో లింగమనేని యూత్, స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన వేడుకలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి రామాలయంలో పూజలు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మాజీ వైస్ ఎంపీపీ లింగమునేని బాబూరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు బొల్లా మల్లికార్జునరావు, మండవ ఇందిర, రాజులపాటి రామాంజనేయులు, మోపిదేవి నాగరాజు, గోపాలకృష్ణ పాల్గొన్నారు. నిడుమోలులో చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కేక్ కట్ చేశారు.

గరికపర్రులో రక్తదానం

టీడీపీ తోట్లవల్లూరు మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో గరికపర్రులో భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడకు చెందిన లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన శిబిరంలో 51 మంది రక్తదానం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, శివరామ్‌ప్రసాద్ నివాళులర్పించారు. 2వేల మందికి అన్నదానం చేశారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కోట వీరబాబు, ఎంపీటీసీ సభ్యుడు నర్రా వెంకట అప్పారావు, గూడపాటి గిరిబాబు, రామినేని కుటుంబయ్య, ఉప్పులూరి గోపాలకృష్ణ పాల్గొన్నారు. తోట్లవల్లూరులో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఆధ్వర్యంలో వందమంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. వల్లూరుపాలెంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఈడే వాసు, కొనకాల వాసు, కోటిబాబు పాల్గొన్నారు.

మొవ్వలో వేడుకలు

మొవ్వలో టీడీపీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తాతినేని పూరచంద్రరావు, మండవ కోటేశ్వరరావు, ఈడే నాగేశ్వరరావు, శీలం బాబూరావు పొట్లూరి బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

పదోన్నతులకు సహకరించండి

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ల వినతి

పామర్రు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఆరేళ్ల నుంచి గ్రామ సచివాలయాల్లో సేవలందిస్తున్న తమకు పదోన్నతి కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తమకు సహకరించాలని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజాకు మండలంలోని గ్రామ సచివాలయాల ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు వినతి పత్రం అందజేశారు. ఉన్నత చదువులు చదివిన తమకు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి నేటి వరకు ఎలాంటి పదోన్నతి కల్పించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్-2 వార్డెన్ల పోస్టుల భర్తీ చేసేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు షేక్ సమీర్ హుస్సేన్, సీహెచ్ శ్రీనివాసరావు, పి.సృజన్, బి.పల్లవి, కె.సుధారాణి, ఆర్.రవిబాబు, వీర్రాజు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు వినతిపత్రం అందిస్తున్న ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

● జనసేన నాయకులు, కార్యకర్తలకు సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ సందు పవన్‌కుమార్ సూచన

గుడివాడ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, అన్ని విధాలుగా అండగా నిలవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలని సెంట్రల్ ఆంధ్ర జోన్ జనసేన కన్వీనర్ సందు పవన్‌కుమార్ సూచించారు. ఆదివారం రామిసెట్టి మురళీ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన అర్జీలు స్వీకరించారు. కార్పొరేషన్ రుణాలు, ఎన్ఎంఆర్ పోస్టులు పారదర్శకంగా కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. నాయకులు మజ్జి శ్రీనివాసరావు, న్యాయవాది దాసరి సుధాకర్, గడ్డం పండు, కూనపరెడ్డి సత్యనారాయణ, యడ్లపల్లి బుజ్జులు, పందిళ్ల గణపతి, అడపా విశాల్, చింతా రామకృష్ణ పాల్గొన్నారు.



అర్జీలు తీసుకుంటున్న జనసేన నాయకులు

కార్యకర్తలకు అండగా ఉంటా

● గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు ఎపుడూ అండగా ఉంటానని, ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించాక తొలిసారి పార్టీ మండల కార్యాలయానికి వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు, పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా డైరెక్టర్ వీబీకేబీ సుబ్బారావు(కొతవరం బాబూరావు)లు రావికి శాలువ కప్పి సత్కరించారు. ఎ.రామ్మోహనరావు(చంద్రాల చిట్టిబాబు) పూలబొకే ఇచ్చారు. భారీ గజమాలతో నాయకులు ఆయనను సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వరచౌదరి, నీటి సంఘాల అధ్యక్షులు ఎస్వీఎస్ ప్రసాద్, చలసాని శ్రీధర్, డీసీ వైస్ చైర్మన్లు వీరమాచనేని నాగజయరాం, పోతురాజు, జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్‌పర్సన్ శాయిన పుష్పావతి పాల్గొన్నారు.



గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు

కొండాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వేమవరం కొండాలమ్మ ఆలయంలో ఆదివారం 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ ఈవో ఎ.కొండలరావు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు వేసవి వేడికి ఉపశమనంగా దేవస్థానం వారు ఏర్పాటు చేసి మజ్జిగను ఆయన పంపిణీ చేశారు. భక్తులు అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉచిత వైద్యశిబిరం

గుడివాడ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కోతిబొమ్మసెంటర్‌లోని టి.ప్రభావతి గార్డెన్స్‌లో డాక్టర్ తిపిర్నేని లక్ష్మీపెరుమాళ్లు, ప్రభావతి, చలసాని రాయన్‌చౌదరిల జ్ఞాపకార్థం పెద్ద అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో గుండె, నరాలకు సంబంధించిన వ్యాధులకు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు మాధురి, తరుణ్‌సాయి, హంసిని, నిఖితలు వైద్యసేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, కిరణ్‌బాబు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి నరేష్, పూర్వ అధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సూర్యచంద్రరావు, శంకరరావు, రమణమూర్తి, మారుతీకుమార్, ఉదయభాస్కరరాజు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా చెరువు తవ్వకం

● పట్టించుకోని అధికారులు

కూచిపూడి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని యద్దనపూడి శివారు ప్రాంతంలోని ఏడెకరాల విస్తీర్ణంలో ఉన్న మెట్ట పొలాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుగా మారుస్తున్నారు. యంత్రాల సహాయంతో ఆదివారం మట్టిని తవ్వి ఆ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇప్పటి వరకు మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి ఎలాంటి అనుమతులు రాలేదు. ఇదే స్థలంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మెరక తీసే నిమిత్తం తవ్వకాలు ప్రారంభించినప్పటికీ కొంతమేర తవ్వకాలు జరిపారు, వాటాదారుల మధ్య వివాదాలు పొడచూపడటంతో అప్పట్లో తవ్వకం పనులు నిలుపుదల చేశారు.

తాజాగా కూటమి నేతల ఆధ్వర్యంలో ఆ పనులు ప్రారంభించారు.

> **ఎలాంటి అనుమతులు లేవు**
>
> మూడు ఎకరాల్లో మెరక తీసేందుకు అనుమతులు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై మా కార్యాలయం నుంచి అనుమతుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు.
>
> - తహసీల్దార్ మస్తాన్



మట్టిని తవ్వుతున్న యంత్రం, బయటికి తరలిస్తున్న ట్రాక్టర్



డాక్టర్ పొట్లూరి వంశీమోహన్‌కు వైద్యసేవ పురస్కారాన్ని అందజేస్తున్న కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు

ముగిసిన నాటిక పోటీలు

గుడివాడ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటిక పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం రాత్రి తొలి ప్రదర్శన 'జనరల్ బోగీలు' ప్రేక్షకులను కట్టిపడేసింది. జనరల్ బోగీల్లో ప్రయాణించే ప్రయాణికుల పట్ల రైల్వే శాఖ చూపుతున్న వివక్షను ప్రశ్నిస్తూ.. జనరల్ బోగీల్లోకి వెళ్లేవారికి కూడా గుర్తింపు తప్పనిసరిగా ఇవ్వాలని, ఏవైనా ప్రమాదాలు, మరణాలు సంభవించినప్పుడు గుర్తింపునకు ఉపయోగపడతాయని ఒక విశ్రాంత ఉపాధ్యాయిని చేసే పోరాటాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. రెండో ప్రదర్శనగా గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి 'ఇది అతని సంతకం' నాటిక అందరిని ఆకట్టుకుంది, చివరి ప్రదర్శనగా నటరాజ డ్రమోటిక్, పెందుర్తి వారు ప్రదర్శించిన 'శిథిల జీవి' నాటిక ప్రతి ప్రేక్షకుడిని కదిలించింది. పురస్కార ప్రదానోత్సవంలో భాగంగా బోయిన రాజేష్ యువ పురస్కారాన్ని వర్థమాన నటుడు బనిగళ్లపాటి నాగసాయి, డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు వైద్యసేవ పురస్కారాన్ని డాక్టర్ పొట్లూరి వంశీమోహన్, పామర్తి సుబ్బారావు జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రసిద్ధ రంగస్థల నటుడు, దర్శకుడు నాయుడు గోపీకి అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, ఆడిటర్ జి.బాబుశ్రీకర్ పాల్గొన్నారు.



మడకా ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న యలవర్తి శ్రీనివాసరావు, బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు

ఖో-ఖో అభివృద్ధికి మడకా ప్రసాద్ అవిరళ కృషి

● ఖో-ఖో అసోసియేషన్ జిల్లా చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు

గుడివాడ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): గుడివాడ ఖో-ఖో క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్ది, ఖో-ఖో క్రీడాభివృద్ధికి మడకా ప్రసాద్ అవిరళ కృషి చేశారని ఖో-ఖో అసోసియేషన్ జిల్లా చైర్మన్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మడకా ప్రసాద్ పదవీ విరమణ, అభినందన సభ నిర్వహించారు. ఖో-ఖో, ఎన్‌సీసీల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేలా మడకా కృషిచేశారని జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. మడకా ప్రసాద్ దంపతులను సత్కరించారు. డాక్టర్ పొట్లూరి వంశీ మోహన్, సాయన రాజేష్ పాల్గొన్నారు.

పేదలకు కళ్లజోళ్ల పంపిణీ

పామర్రు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జుజ్జవరంలో ఇటీవల టీడీపీ నాయకుడు జోగి గంటలయ్య, విశాంత్ర ఉపాధ్యాయురాలు అమ్మిలేశ్వరమ్మ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన నేత్రవైద్యశిబిరంలో 115 మందికి కళ్లజోళ్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి గంటలయ్య దంపతులు సమకూర్చిన కళ్లజోళ్లను గ్రామంలో ఉచితంగా పంపిణీ చేశారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు జన్ను శోభన్‌బాబు, మాజీ సర్పంచ్ జన్ను నాగమురళి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పసుపులేటి రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ప్రార్థనలు

గుడివాడ/తోట్లవల్లూరు/పెదపారుపూడి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈస్టర్ పండుగను ఆదివారం గుడివాడలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి(ఆర్సీఎం చర్చి), గుడ్ మెన్‌పేట విచారణ అవిలాపురి తేరేజమ్మ చర్చి గుడివాడ-2లో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి నుంచి ప్రార్థనలు నిర్వహించి దివ్యబలిపూజ సమర్పించారు. విచారణకర్తలు ఫాదర్ గుజ్జుల మైఖేల్, ఫాదర్ మందపాటి లూయిస్‌రాజులు, సహాయ గురువులు అందుగుల శ్రీకాంత్ భక్తులకు క్రీస్తు సందేశమిచ్చారు. సీఎస్ఐ రక్షణ సైన్యం, ఫుల్‌గాస్పెల్ చర్చి దేవాలయాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. కౌన్సిల్ సభ్యులు, మరియదళ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో..

మండలంలోని చర్చిల్లో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు యేసు మరణాన్ని జయించి సమాధి గెలిచినాడు అంటూ క్రైస్తవులు గీతాలు పాడారు. ప్రార్థనలు చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు.

పెదపారుపూడి మండలంలో..

ఎలమర్రు, వెంట్రప్రగడ, దోసపాడు, చిన్నపారుపూడి, పెదపారుపూడి రక్షణ సైన్యం దేవాలయంలో ఈస్టర్ పండుగ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు ఈస్టర్ సందేశాన్ని అందించారు.